# ప్రమిద

"రాణీ! రాణీ!" సంతోషాతిరేకంతో కేకవేస్తూ జబర్దస్తీగా వచ్చాడు మధు.

"ఏమిటా హడావుడి?' రాణి పలికేలోగానే హాల్లో వున్న కమలమ్మ చిరునగవుతో ప్రశ్నించింది.

"నాకు ప్రమోషన్ వచ్చిందమ్మా. మా బ్రాంచి ఆఫీసుకు వారంరోజులలో మద్రాసుకు వెళ్ళిపోవాలి" ఉత్సాహంగా చెప్పాడు మధు.

తల్లి వదనం ఆనందవికసితమైంది, "బావుంది నాయనా ఇంతకూ ఇదంతా నీ భార్య అదృష్టం! రాణి పాదమహిమ. ఏడాదిలోనే పరీక్ష పాసవటం. చక్కటి ఉద్యోగం, ప్రమోషన్—అన్నీకూడా....

"ఊఁ" తల్లి మాటలను సగంలోనే త్రుంచేశాడు మధు నిష్ఠూరంగా,

"ఎప్పుడేది చెప్పవచ్చినా నువ్వింతే. ఉత్సాహమంతా చంపేస్తావ్" విసుక్కుంటూ వెళ్ళిపోయాడు గదిలోకి. "అయ్యో, ఇప్పుడు నేమన్నాననీ?" అనే తల్లి మాటలు విన్పించుకోకుండానే.

గదిలోనుండి అంతా వింటూనేవున్న రాణి "కంగ్రాచ్యులేషన్సండీ" అంటూ సంతోషంగా ఎదురు వెళ్ళింది. అప్పుడే లోనికి వస్తూన్న భర్తకు.

"ఊఁ" విసుగూ; కోపం ప్రస్ఫుటమయ్యాయి మధు స్వరంలో.

"ఏం, ఉద్యోగమేదో నీకే వచ్చినంత గర్వంలో ఉన్నావే?" హేళనగావున్న ఆ క్రోధ స్వరానికి నివ్వెరపోయి నిశ్చేష్టయై నిలబడింది రాణి.

"సినిమా నటనలు నా దగ్గర ప్రదర్శింపనక్కరలేదు. కానీ కాస్త కాఫీ పడేయి ముఖాన!" కటువుగా అని ముఖానికి దినపత్రిక అడ్డుపెట్టుకూర్చున్నాడు మధు.

"ఏమంత ఆగ్రహం? అంత సంతోషంగా వచ్చి, ఇంతలో యిలా మారిపోయా రేమిటి?" కాఫీ అందిస్తూ మెల్లని స్వరాన ప్రశ్నించింది రాణి.

అతడినుండి సమాధానంలేదు,

"సినిమాకు వెళదాం. సిద్ధంగా వుండమని చెప్పారు. మర్చిపోయారా?" మృదువుగానే అడిగింది.

"ఔనౌను. మిమ్మల్ని సినిమాలకూ షికార్లకూ త్రిప్పే నౌకర్ల క్రిందా, మీ షోకుల నిమిత్తం డబ్బు సంపాయించే యంత్రాంగాలనూ దిగజారిపోతున్నారు, మగవాళ్ళు ఆనాటి కానాడు, ఛీ, ఎంత హీనమైపోయింది మగవాడి గతి?"

అతడి ఆవేశ ఘోరణికి అర్థసందర్భాలను కేకవేస్తూ మౌనంగా నిలబడిపోయింది రాణి.

"నవ్వుతూ వచ్చినవాడివి - అంతలోనే అలా మూతి పోయావేమిట్రా? ఇంతకూ నే నేమన్నాననీ" అంటూ కమలమ్మ ప్రవేశించింది.

"ఏమీ లేదంత త్తయ్యా, ఎందుచేతనో విసుగ్గా ఉన్నారు. మరం యింకా విసిగించడం దేనికి!" అంటూ మెల్లగా అక్కడినుండి తప్పుకోన జూచింది రాణి. అంతలో భర్త మాటలు అశనిపాతాలలా తగలడంతో వేస్తూన్న అడుగు వెనుకకు తీసుకుంది.

"రాత్రింబవళ్ళు వచ్చిచచ్చి నిద్రాహారాలు లేకుండా చదివి పాసైతే అది నీ చలవా? చచ్చిచెడి ఉద్యోగం సంపాదించుకుంటే అది నీ అదృష్టమూ? గొడ్డుచాకిరీ చేసి ఆఫీసర్ అభిమానం సంపాదించి ప్రమోషన్ తెచ్చుకొంటే అది నీ మహిమ! ఔనా?"

"ఆ మాట నేనన్నానా?" హీనస్వరంతో ప్రశ్నించింది రాణి.

"అంటేనేం? అనిపిస్తేనేం? ఛీత్కారం చేస్తూ నిష్క్రమించాను.

అత్తా కోడండ్రకు అవగతమైనది అతడి ఆగ్రహ కారణం.

"వాడు పట్టి అహంభావమ్మా ఏమీ అనుకోకమ్మా రాణి" అన్నది ఓదార్పుగా కమల. చిన్నబోయిన కోడలి వదనం చూస్తూ.

"పోనీ ఆయనకు కోపంవచ్చే మాటలు మీరు అనడం దేనికత్తయ్యా? ఆయన చెప్పినట్లు–శ్రమపడ్డారేమో ఫలితం కనిపిస్తున్నది. ఇందులో నాదేముంది?" అన్నది రాణి.

కమల ఏమీ మాట్లాడలేదు. ఆమెకు తెలుసు, కోడలి మనసు!

## 2

"ఇల్లు చాలా బాగుంది" అన్నది మద్రాసులో ఇల్లు కుదిరిన తర్వాత వచ్చిన రాణి.

"ఆఁ! మరి మన సెలక్షన్ ఏమనుకున్నావ్? అద్దె కొంచెం ఎక్కువపోతేపోయిందిలే" అన్నాడు సగర్వంగా మధు.

"మర్నాడు ఆఫీసునుండి ఉత్సాహంగా యిల్లు జేరిన భర్తతో "చూడండి; నేను అంత అందంగా అలంకరించానో యిల్లంతనూ. మీరు మహా మీ సెలక్షన్ కే మురిసి పోయారు." అన్నది రాణి.

ఇంటి అలంకరణ అంతనూ విశాలనేత్రాలతో తిలకించిన మధువికసితవదనారవిందం అంతలోనే ముకుళించుకుపోయింది.

స్వరంలో కర్కశత్వం నిండుకున్నది. "తీరికగా యింట్లో తిని కూర్చుని, మగవారు చెమటోడ్చి తెచ్చిన డబ్బును ఎన్ని విలాసాలకైనా ఉపయోగిస్తారు. "మీకేం?" అనేశాడు దురుసుగా.

ఆకసాన ఆశ సంతోషంగా విహరిస్తూన్న రాణి అంతరంగం అవమానంతో, బాధతో కృంగిపోయింది. తాత్కాలికానందోద్రేకంలో భర్తస్వభావాన్ని, తనను తాను విస్మరించి, అల్పసంతోషంతో ప్రవర్తించినందుకు లోలోన బాధపడినా, పైకి ఆ బాధ ప్రస్ఫుటం కానీయలేదు.

చిరునగవుతో, మృదుస్వరంతో ఇలా అన్నది. "ఆమాట నిజమే, వేరుగా చెప్పాలా? మీరు లేనిదే నే నెవర్ని! ఎందుకసలు? వృక్షాన్నాశ్రయించిన లతలాగా స్త్రీ పురుషుని అండను ఆశ్రయిస్తుందని పెద్దలు అననే అన్నారు కదా?"

వేడిపెనంపై చన్నీళ్ళు చిలకరించినట్లయింది తనమాటలకు రాణికి తప్పక ఆగ్రహం కలిగి, మరోమాట విసరడమో లేక మౌనంగా అక్కడినుండి నిష్క్రమించడమో చేయగలదనుకొన్న తన ఊహ తప్పిపోవడంతో అతిఆశ్చర్యం జెందాడు మధు. వేడి వస్తువు చన్నీటిని భరించలేక తాత్కాలికంగా మండిపడినా క్రమంగా ఉపశమించి చల్లబడినట్లు "తీపిమాటల్నేర్చావులే" అని తాత్కాలికంగా ఆవడి అహంకారస్వభావము అన్పించినా మాటకుమాట విసరని రాణి ఓర్మికి అతడి అకారణ కోప స్వభావం క్రమక్రమంగా చల్లబడసాగింది.

మంచివలన ప్రయోజనకరమైన మార్పు సిద్ధించి తీరుతుంది. కోపిష్టి అయిన మధు రాణీ ఓర్మిని చూసి రానురాను ముగ్ధుడై చేరువయ్యాడు. కాని అతడి మనస్సులో ఆడవారిపై అల్పభావం ఇంకా అలాగే వున్నది.

## 3

ఉదయం తొమ్మిదిగంటలకు ఆఫీసుకు పోయేందుకు తయారౌతూ “రాణీ” అని పిలిచాడు మధు.

పనిలో వున్న రాణీ రావడానికి కొంత ఆలస్యమే అయ్యింది.

“నేను పిలుస్తే అంత నిర్లక్ష్యమా?” అని ఉరిమాడు.

“నిర్లక్ష్యమేముంది? చేస్తూన్న పనిని ప్రక్కనపొదుపు పెట్టి రావాలి కదా?” అంది మెల్లని స్వరంతోనే.

“ఏమిటా చేస్తూన్న ఘనకార్యం?” అతడిగొంతులో అవహేళన.

“వంటపనే!”

ఆమె నమ్రతతో చెప్పినకొలదీ అతడి ఆగ్రహం అధికమైంది.

“అదేదో నేనుపోయిన తరువాత చూసుకోకూడదూ, మాటిమాటికీ నాచేత పెద్దకేకలు పెట్టించకపోతే?”

"మీ ఆఫీసు కాగితాలు కాపీతీయమన్నారు కదా! అందుకే వంట త్వర త్వరగా కానిస్తున్నాను."

నెపం తనమీదికే తిరగడంతో మధుకు అసహనం పెరిగిపోయింది.

"అర్థమైంది నీ ప్రలాపన. నీ ఆఫీసు కాగితాలుకూడా వ్రాస్తున్నానుసుమా' అని నాకు జ్ఞాపకంచేస్తున్నావా? ఏమీ చేయకపోతే ఎందుకు? ఇంటిలో తిని కూర్చోవడానికా?" మాటలు విసిరేసి చకచకా నడచిపోయాడు. "మొన్న వ్రాసిన వాటిలో రెండుమూడు తప్పులున్నాయి. ఇదివరకు ఒక్కతప్పయినా లేకుండా వ్రాసేదానివి. జాగ్రత్తగా వ్రాయి, సాయంత్రం నేను వచ్చేసరికి అయిపోవాలి ఆ వ్రాతపని" వీధి మెట్లమీదినుండి హుకుంజారీ చేస్తూ వెళ్ళి పోయాడు.

అతనుపోయిన దిక్కేచూస్తూ రాణీ నీరసంగా నిలబడి పోయింది. "ఏమిటో ఈయన ధోరణి? ఎప్పుడేమంటారో—ఎలాగుంటారో తెలియదుకదా!" నిస్పృహాయంగా నిట్టూ ర్చింది.

## 4

"నీ దస్తూరీ చాలా అందంగా వుందే!" మధు కాగి తాలపై సంతకంచేస్తూ, ప్రశంసాపూర్వకంగా అన్నాడు.

ఆఫీసరు, "హుం. నాదికాదండి." సిగ్గుపడ్తూ మందస్వరంతో అన్నాడు మధు.

'ఎవరిది మరి?'' ఆశ్చర్యంగా అడిగాడు ఆఫీసరు.

"ఆఫీసులో పని పూర్తికాని నాడు....ఇంటికి తీసుకు వెళ్తూంటాను కదండి!'' నసిగాడు మధు.

"ఓ! అయితే మీ శ్రీమతిదా!'' అని ఆశ్చర్యంతో ఆనందంతో అన్నాడు ఆఫీసరు. "ఆమె నీకు ఇటువంటి సహాయాలుకూడా చేస్తుంటారా? ఎంత అదృష్టం? ఏం చదివారామె?''

"స్కూల్ ఫైనలే లెండి. అంత ఎక్కువ చదువేమీ కాదు'' పై ఉద్యోగి పొగడ్తకూ సహృదయతకూ కలుగుతున్న సంతోషాతిరేకాన్ని పయికి ప్రదర్శితంకాకుండా నిగ్రహించుకోవటానికి వ్యర్థప్రయత్నాలు చేయసాగాడు మధు.

"అవునులే. చదువు ఎంతైతేనేం! భర్తకు చేదోడువాదోడుగా వుండాలనే జ్ఞానం వుండాలికాని! అదృష్టవంతుడివి.

మౌనంగా ఆ ప్రశంసల నందుకొని తన సీట్లోకి తిరిగి వచ్చి కూర్చున్నాడు మధు. కాని తను చేస్తున్న పనిపై మాత్రం దృష్టి నిలపలేకపోయాడు. ఆఫీసరు పొగడ్తలు అతనిలో అనేక ఆలోచనలు రేకెత్తించాయి. అడుగడుగునా పతిపనిలోనూ తనకు రాణి సహాయం వుంటుంది. ఇంటిపని

సంతసూగాక, తన పనిలో కూడ మూడువంతులవరకూ ఆమే చేసుకుపోతుంది. తనకు అవసరమైన కాగితాలూ, ఉత్తరాలూ వ్రాస్తుంది. పేపరు చదివి వినిపిస్తుంది. ఇంటినంతనూ శుభ్రంగా వుంచుతుంది; ఒకటేమిటి? తనకు ఏయేవేళలలో కావలసిన సౌకర్యం ఆయా వేళలలో సిద్ధంగా లభించుతుంది. అయితే? ఏమిటి అందులో విశేషం? ఆడవాళ్ళపనే అది కదా? ఎందరో ఆడవాళ్ళు ఉద్యోగాలు కూడా చేసున్నారు. ఇక అటువంటప్పుడు రాణి గొప్ప ఏముంది? నేను సంపాదిస్తూంటే హాయిగా ఇంటిపట్టున కూర్చుని అనుభవించుతున్నది. ఇది అనాదినుండీ ఎందరో స్త్రీలు చేస్తూన్నదే. దీనిలో ప్రత్యేకత ఏముంది?....ఆఁ, ఏదో ఆఫీసర్ అన్నాడు, దాని గురించి నాకింత ఆలోచనలేమిటి?

ఆలోచనలో వున్న మధు లక్ష్మి పిలుపు విని అటు చూచాడు.

"ఇవాళ మా అబ్బాయి పుట్టినరోజు. సాయంకాలం చిన్న పార్టీ వుంది. రండి" అన్నది సహ ఉద్యోగిని లక్ష్మి.

మౌనంగా స్వీకరించాడు మధు ఆ ఆహ్వానాన్ని.

"అన్నట్టు - రాత్రి ఆకాశవాణిలో మీ ప్రోగ్రాం విన్నామండి. చాలా బాగుంది మీ పాట" అని అభినందించాడు ప్రక్కనే వున్న రఘు.

"థాంక్స్" అంటూ నవ్వింది లక్ష్మి. "నిజానికి మీరు అభినందించవలసింది నన్ను కాదు నా భర్త శేఖర్ ను.

నాకు అడుగడుగునా ఆయన ప్రోత్సాహం, సహాయం వుంటాయి. అందుకే సుఖంగా యిటు ఆయనతో సమంగా ఉద్యోగం చేస్తూ, అటు గానకళాభివృద్ధిచేసుకుంటూ హాయిగా సంసారం చేస్తున్నాను. ఆర్థికంగా కాని, మరే విధంగా కాని ఏటువంటి లోటూ లేకుండా గడచిపోతూంది'' అన్నది.

రఘు అన్నాడు: "ఏదో అంటావు కానీ మీ స్వకృషీ తెలివి లేనిదే ఆయన ప్రోత్సాహమేంచేయగలదు చెప్పండి?''

''లేదండీ! పొరబడుతున్నారు. అనుక్షణం వారి పనులలో నేను సాయంచేస్తాను. నాపనులలో ఆయన సహాయం, సహకారం, ప్రోత్సాహం వుంటాయి. నా స్నేహితులనేకమంది సంసారాలలాగా అల్పాధిక్య భావాలూ, అపార్థాలూ, అసంతృప్తులూ మాకు లేవు. అందుకే నిర్విచారంగా, నిర్మలంగా వుంటుంది మాకు. మా మా విద్యలలో, వృత్తులలో నిర్విచారమయి కృషి సల్పుతాం! ఫలితాలు ఫలవంతంగా వుంటాయి. అందుకే నే నెప్పుడూ నా విషయమైన అభినందనలు మా వారికే చెందాలని సగర్వంగా అంటూంటాను. ఏ వ్యక్తి తెలివితేటలకైనా దోహదమిచ్చే భాగస్వామి లేనిదే రాణింపు వుండదు. మేలిమిజాతి సువర్ణమైనా మెరుగులు దిద్దేవారు లేనిదే ప్రకాశింపజాలదు కదా!''

ఆరోజంతా ఆ లక్ష్మి మాటలే మధు చెవులలో నినాదించసాగాయి. తనకు ఇంతకాలం తెలియని విషయమేదో

నేను హఠాత్తుగా తెలియచేస్తున్నట్టు అంతరంగంలో అస్పష్టంగా అనిపించింది. అదే ఆలోచనలతో ఆ సాయంత్రం పార్టీకి వెళ్ళాడు మధు.

అందరూ సరదాగా కబుర్లలో మునిగివుండగా ఆఫీసర్ కారు వచ్చి ఆగగానే, సహజ కుతూహలంతో అన్ని నేత్రాలూ అటు తిరిగాయి. ఆఫీసర్ కుటుంబాన్ని చూడాలనే ఆకాంక్షతో. కాని అందరి ఆశ అడియాస అయ్యింది. ఆఫీసర్ భార్యామణి రానేలేదు. అతడి పిల్లలు ముగ్గురూ మాత్రం వచ్చారు.

"ఆవిడగారు రాలేదేం?" అని లక్ష్మి అడిగినదానికి ఆఫీసర్ ఏదో సాకు చెప్పారు. అతడి పిల్లల్ని చూచిన ఎవ్వరూ ఆశ్చర్యపడకుండా, అసహ్యపడకుండా వుండలేదు. కారునుంచి దిగుతూనే వెకిల నవ్వులతో - ప్రవర్తనతో ఒకళ్ళనొకళ్ళు త్రోసుకుంటూ గిల్లుకుంటూ దిగారు.

"అదేమిటి? మురికి గుడ్డలతో వెకిలిగా అలావున్నారు ఆఫీసరు పిల్లలు? అంతకంటె మరెవరైనా నయమే" అన్నాడు. మధు మెల్లగా ప్రక్కనే వున్న రఘుతో.

"అదంతా ఒక కథలే! నువ్వు క్రొత్తగా వచ్చావు. నీకు తెలియదు" అనేశాడు రఘు తేలికగా. "అతడితో కలసి ఎక్కడికీ రాదు. ఆవిడ దారి ఆవిడది."

"ఏమిటది?" కుతూహలంగా ప్రశ్నించాడు మధు.

రఘు చెప్పసాగాడు, ఆయనభార్య బియ్యే లే, ఆ అహంకార
తీపి మినహా తెలివి ఏ కోశానా లేదావిడకు. ఈయన పా
పగలంతా ఆఫీసులో పడివుంటాడు. ఆవిడ విలాసాలూ, విన
దాలతో ఆమె నిశ్చింతగా తిరుగుతుంది పిల్లలను పెంచడ
తెలియదు. బుద్ధి గరపుకోవడం తెలియదు. అలా పిల
వాళ్ళ మటుకు వాళ్లు గాలికీ ధూళికీ పెరిగి అలా అంద
హేళనలకూ గురి అవుతారు పాపం, చూస్తున్నావా వా
వాలకాలూ, దుస్తులూను? ఈయన జీతమంతా ఆవి
చేతిలో పోస్తే ఆపడకు అవసరాలకు ఖర్చు చేసుకోవడ
రాదు. చుట్టూ అప్పులు, అవహేళనలు! ఒక్కమాటల
చెప్పాలంటే తెలివిగా సంసారం చేయడం రాదు. ఫలితంగా
అనేక అనర్థాలూ'' అంటూ ముగించాడు రఘు.

"పాపం! ఆఫీసర్ మాత్రం చాలా తెలివైనవారు
ఉదారులు'' అంటూన్న మధు సానుభూతితో.

"ఔనయ్యా! కాని ఏం లాభం—ఆ తెలివిని నిల
వునా నాశనంచేసే వాళ్లున్నప్పుడు. అందుకే తెలివి వున
ప్పటికీ అది రాణింపచేసే దోహదకారు లుండాలి. చూడు
ఒక జ్యోతి వెలుగుతూంటే ఆ జ్యోతి ప్రకాశాన్ని చూ
మురుస్తారు. కాని దాని గురించి లోతుగా ఆలోచిస్తే....?

"జ్యోతిర్మయ పులతో పరిసరాలు ప్రకాశవం
మవుతాయి. దశదిశల తన కాంతులను వెదజల్లే ఆ దీపశిఖను

చూచి ముగ్ధులయ్యేవారూ, ఆరాధించేవారూ, ఆ వత్తికీ తైలా
నికీ ఆధారభూతమై నిలచి వాని భారాన్ని భరిస్తూ అజ్ఞా
తంగా పడివుండే ప్రమిద ప్రాముఖ్యం ఎంతో గుర్తించ
గలరా? తనకు నిశ్చలమైన ఆధారపీఠం ఆ ప్రమిద అనేసంగతి
ఆ జ్యోతి అయినా గుర్తించగలదా?"

రఘు మాటలతో మధు అంతరంగంలో జ్ఞానోదయ
మైనది. వేయిజ్యోతులు వెలుగొందినట్లయినది. తల్లి కమల
మాటలనూ, స్నేహితుడు రఘు మాటలనూ పోల్చి చూచు
కున్నాడు, మధు. ఇంటిపని చేయడమేగాక తనకు పరీక్ష
లలో నోట్సు వ్రాసిపెట్టడం, తనతోపాటు మేల్కొని; నిద్ర
పోనీయకుండా హెచ్చరిస్తూ కాఫీ అందిస్తూ దగ్గరుండి చది
వించడం, తాను చదువుతూనే నిద్రపోతే పుస్తకాలు జాగ్రత్త
చేసి లైటు తీయడం తిరిగి ఉదయమే మేల్కొలిపి చదివింప
చేయడం, ప్రస్తుతం తన ఆఫీసు పనులలోకూడ సాధ్యమై
నంత తోడ్పడడం తనకు అనుగుణంగా నడచుకుంటూ, తన
సంపాదనను పొదుపుగా ఖర్చుచేసి, ఆదాచేస్తూ తనకు ఎటు
వంటి విచారమూ కలుగకుండా సుఖమయజీవితం సాగించేం
దుకు తోడ్పడుతూన్న భార్య రాణి ప్రాముఖ్యత ఎంతో ఈ
క్షణంలో గుర్తింపు కలిగింది.

రఘు మాటలు నిజం! నిశ్చయంగా నిలబడి వెలు
గొందడానికి జ్యోతికి తననూ తైలాన్ని సహనంతో భరించి
నిలబెట్టే ప్రమిద అత్యవసరం, కొడి గట్టకుండా మధ్య మధ్య

ఎగద్రోయడానికి చిన్నపుల్ల అవసరం. అవి అత్యల్పంగా కన్పించినా అవి లేనిదే జ్యోతిలేదు. భార్యాభర్తల నడుమ సంబంధంకూడ అంత బలిష్ఠమైనదే. అడుగడుగున చేదోడు వాదోడుగా వుండే జీవిత భాగస్వామి లేనిదే వ్యక్తి విలువ రాణింపజాలదు; అజ్ఞాతంగా పడివుండే ఆ వ్యక్తియొక్క అపారమైన విలువ ఎప్పుడో ఒకప్పుడు గుర్తింపబడకతప్పదు.

పూర్తిగా అహంకార దూరమైన మనస్సుతో ఇల్లు జేరిన అతడు, భార్య రాణితో అనుదినంలాగా ధుమ ధుమ లాడుతూ ప్రవర్తించలేదు.

"రాణీ! ఇంతకాలం నిన్ను నొప్పించినందుకు మన్నించు ఇక ఎన్నడూ నీకు కష్టం కలుగనీయను. నా జీవనజ్యోతికి నీవే ప్రాణం 'అని అన్యాయ నొలకబోస్తూన్న భర్త అసాధారణానురాగానికి సంతోషాతిరేకంతో మాట్లాడజాలకపోయింది రాణి.

ప్రతి పని ఫలితమూ తన ప్రయోజకత్వంగానే గుర్తింపబడాలంటూ, అందుకు భిన్నంగా ప్రవర్తించినవారిని ఎటువంటి మాటలతోనయినా అవమానించడానికి వెనుకాడని అతడు యింత త్వరలో ఇలా మారగలడని ఆమె ఎన్నడూ అనుకోలేదు!